# తీరిన నాలుగు దశాబ్దాల పోడు సమస్య

- అటవీ శాఖ వేధింపుల నుంచి విముక్తి
- నియోజకవర్గంలో 15,107మందికి లబ్ధి
- 48,300 ఎకరాలకు పోడు పట్టాలు
- రైతుబంధు కింద రూ.24.15కోట్లు జమ
- పంట రుణాలకు లైన్ క్లియర్
- కేసీఆర్ రుణం తీర్చుకుంటాం





నాడు గిరిజనులపై దాడులు చేస్తున్న ఫారెస్ట్ అధికారులు, నేడు పోడు భూములో దర్జాగా వ్యవసాయం చేస్తున్న రైతులు, టేకులపల్లిలో పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ (ఫైల్)

ఇల్లెందు, నవంబర్ 22: ఇల్లెందు నియోజకవర్గంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో పోడు భూములకు పట్టాలివ్వాలని గిరిజనులు అనేక ఆందోళనలు, పోరాటాలు చేశారు. ఒక వైపు పోరు జరుపుతూనే మరోవైపు వ్యవసాయం చేస్తున్నారు. ఈ క్రమంలో నిత్యం పాలకుల వేధింపులకు గురయ్యారు. నాగలి పడితే ఫారెస్ట్ అధికారుల అడ్డగింతలు.. పోలీస్ కేసులు.. జైళ్లలో మగ్గడం.. బెయిల్‌పై బయటకు రావడం పోడు వ్యవసాయానికి పూనుకోవడం.. మళ్లీ పాత కథే పునరావృతం కావడం.. వానకాలం వచ్చిందంటే ఏజెన్సీలో యుద్ధ వాతవరణం నెలకొనేది.. సాగు చేసుకుంటున్న పోడు భూములను అటవి అధికారులు ఎప్పుడు గుంజుకుంటారేమోనన్న ఆందోళన ఉండేది. తమ గోడు గత పాలకులు పట్టించుకోక పోవడంతో గిరిజనుల కోరిక ఆరణ్య రోదనగా మారింది..

తెలంగాణ రాష్ట్రం తెచ్చిన నాయకుడే పాలకుడు కావడంతో గిరిజన బిడ్డల ఆక్రందనలు, ఆందోళనలను మాయమయ్యాయి. పోడు భూములకు పట్టా లు వచ్చాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆ భూములకు గిరిజనులను యజమానిని చేశారు కేసీఆర్ అంతులేని వ్యధను దూరం చేసి ధైర్యంగా వ్యవసాయం చేసుకునేందుకు మార్గం సుగమం చేసిన కేసీఆర్‌కు రుణ పడి ఉంటామని గిరిజనులు అంటున్నారు.

జల్.. జంగల్.. జమీన్ అని నినదించిన గోండు వీరుడు కుమురంభీం పుట్టిన గడ్డ ఆసిఫాబాద్ జిల్లాలోనే ముఖ్యమంత్రి కేసీఆర్ పోడు భూములకు పట్టాలను పంపిణీ చేశారు. పట్టాలు ఇచ్చేందుకు ప్రభుత్వం సుదీర్ఘ కసరత్తు చేసింది. అటవీ, రెవె న్యూ, గిరిజన సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఫారెస్ట్ కమిటీలను వేసి అర్హులైన పోడు రైతులను గుర్తించింది. నియోజకవర్గ వ్యాప్తంగా 5 మండలాల్లో ఫారెస్ట్ రైట్ కమిటీలు క్షేత్ర స్థాయిలో పరిశీలించాయి. ఇల్లెందు నియోజకవర్గలో 48,300 ఎకరాలకు సంబంధించి 15,107 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం పోడు పట్టాలను అందించింది. రూ. 24.15 కోట్ల రైతు బంధు డబ్బులను రైతుల ఖాతాల్లో జమచేసింది.

### సీఎం కేసీఆర్ మానవతా వాది



పోడు భూములకు పట్టాలివ్వాలని కోరుతూ గత నాలుగు దశాబ్దాలుగా ఇబ్బందులు పడ్డ గిరిజన ప్రజలకు పట్టాలిచ్చి ఆదుకున్న మానవతా వాది ముఖ్యమంత్రి కేసీఆర్. ప్రతి పథకాన్ని మానవీయ కోణంలో ఆలోచించి నిర్ణయం తీసుకుంటారు. పోడు భూముల సమస్యను కూడా అదే విధంగా ఆలోచించి నిర్ణయం తీసుకున్నారు. జిల్లాలోనే అత్యధికంగా ఇల్లెందు నియోజకవర్గంలో గిరిజన రైతులు పట్టాలు అందుకున్నారు. ఈ పట్టాల పంపిణీ సువర్ణాక్షరాలతో లిఖించ దగ్గ రోజు. 48,300 ఎకరాలకు గిరిజనులు భూయజమానులు ఆయ్యారు. నాకు తెలిసి దేశంలో ఎక్కడా ఇంత పెద్ద ఎత్తున అటవీ భూమిపై హక్కులు కల్పించలేదు. ఆది నుంచి ముఖ్యమంత్రి కేసీఆర్ బాధిత వర్గాలకు అండగా ఉన్నారు. ముఖ్యంగా గిరిజన పక్షపాతిగా నిర్ణయాలు తీసుకున్నారు. అందుకే దశాబ్దాల పోడు భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపారు. మనల్ని ఆదుకున్న కేసీఆర్‌ను రానున్న రోజుల్లో గిరిజనులందరూ ఆశీర్వదించాలి.

**- బానోత్ హరిప్రియ, ఎమ్మెల్యే, ఇల్లెందు**

### 15,107 మంది రైతులకు లబ్ధి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 50,595 మంది రైతులకు 1,51,195 ఎకరాలకు ప్రభుత్వం పట్టాలు పంపిణీ చేసింది. అందులో ఇల్లెందు నియోజకవర్గంలో అత్యధికంగా 48,300 ఎకరాలకు సంబంధించి 15,107 మంది రైతులకు పోడు పట్టాలు వచ్చాయి. ఇల్లెందు మండలంలో 5,033 మంది రైతులకు 14,745 ఎకరాలు, బయ్యారం మండలంలో 5137 మందికి 17,425 ఎకరాలు, టేకులపల్లి మండలంలో 4,251 మంది కి 13వేల ఎకరాలు, గార్ల మండలంలో 450మందికి 2,528 ఎకరాలు, కామేపల్లి మండలంలో 236 మందికి రైతులకు 602 ఎకరాలకు పట్టాలిచ్చారు. పట్టాలిచ్చిన వెంటనే ప్రభుత్వం రైతుబంధు పథకం కింద రూ.24.15 కోట్లు రైతుల ఖాతాల్లో నేరుగా జమచేసింది. దీంతో ఏజెన్సీ గిరిజనుల చిరకాల కోరిక నేరవేరి ధైర్యంగా వ్యవసాయం చేసుకుంటున్నారు.

### గిరిజనులను ఆదుకున్న దేవుడు కేసీఆర్..



బతకడానికి ఏమి లేక నాడు పోడు కొట్టుకుని వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాం. అడవిలో వ్యవసాయం చేయొద్దని అధికారులు అనేక విధాలుగా ఇబ్బందులకు గురిచేశారు. వర్షాకాలంలో ఫారెస్ట్ అధికారులతో ప్రతి రోజు గొడవే. మేము తిరగబడితే కొంత మంది ఫారెస్ట్ అధికారులు కొట్టిన రోజులున్నాయి. అనేక సార్లు కేసులు పెట్టి జైలుకు పంపారు. ఇలా 30, 40 ఏళ్ల నుంచి జరుగుతున్నది. కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాకున్న 3 ఎకరాలకు పోడు పట్టాలందించి ఆదుకున్నారు. వెంటనే రైతు బంధు కూడా పడింది. కేసీఆర్‌కు జీవితాంతం రుణపడి ఉంటాం.

**- ఆజ్మీర సుశీల, పోడు రైతు, కొమరారం , ఇల్లెందు మండలం**

### రానున్న ఎన్నికల్లో కేసీఆర్‌కు అండగా ఉంటాం..



నాకు వివాహం అయి 10 ఏళ్లు అవుతున్నది. అప్పటి నుంచి పోడు భూములకు పట్టాలివ్వాలని ప్రభుత్వాన్ని అడుగుతున్నాం. అధికారుల చుట్టూ తిరిగినా ఎవరూ పట్టించుకోలేదు. ఇక పోడు భూములకు పట్టాలు వస్తాయని అనుకోలేదు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకుని మమ్ములను పోడు భూములకు యజమానులను చేశారు. పోడు భూమి తప్ప మాకు మరే బతుకుదెరువు లేదు. ఫారెస్ట్ అధికారులు వచ్చి ఇబ్బందులు పెట్టిన రోజులు ఇంకా గుర్తుకొస్తున్నాయి. నాకు 4 ఎకరాల పోడు భూమి ఉంది. పట్టా వచ్చినంక రైతు బంధు కూడా పడుతున్నది. కేసీఆర్‌కు మేము రుణపడి ఉంటాం.

**- పాయం ధనలక్ష్మి, పోడు రైతు, కొల్లాపురం, ఇల్లెందు మండలం**

### కేసీఆర్ ప్రభుత్వాన్ని మరచిపోం..



నాకున్న 5ఎకరాలకు కేసీఆర్ సార్ పట్టా ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వాన్ని మరచిపోం. గత ప్రభుత్వంలో మమ్ములను అనేక ఇబ్బందులకు గురి చేశారు. భూమిని నమ్ముకుని బతుకుతున్న మాపై అనేక దాడులు చేశారు. ఫారెస్ట్ అధికారులు, పోలీసులు నిత్యం వేధింపులకు గురిచేశారు. భూమి నుంచి వెళ్లగొట్టాలని కేసులు పెట్టి జైళ్లకు పంపారు. కానీ కేసీఆర్ మాకు పట్టాలిచ్చి బతుకుపై నమ్మకం కలిగించారు. మాకు వ్యవసాయం తప్ప మరే పనిలేదు. ఇప్పుడు అధికారులు వేధింపులు, బెదిరింపులు లేవు. ప్రశాంతంగా వ్యవసాయం చేసుకుంటున్నాము. ఇంతటి సహాయం చేసిన కేసీఆర్ సార్‌కు రానున్న రోజుల్లో అండగా ఉంటాం.

**- పాడుగు సికింద్రా, సీతానగరం, ఇల్లెందు మండలం**

# మున్సిపాలిటీ అభివృద్ధి బాధ్యత నాదే

**మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్‌గౌడ్**




ఇల్లెందు: మాట్లాడుతున్న వెంకట్‌గౌడ్, ఇల్లెందు రూరల్: గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న వెంకట్‌గౌడ్



టేకులపల్లి: ప్రచారం చేస్తున్న ఇస్లావత్ బాలునాయక్, కార్యకర్తలు



ఇల్లెందు రూరల్: ప్రచారం చేస్తున్న నాయకులు, కార్యకర్తలు

ఇల్లెందు, నవంబర్ 22: మున్సిపాలిటీని మరింతగా అభివృద్ధి చేసుకునే బాధ్యత నాదేనని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్‌గౌడ్ అన్నారు. బుధవారం పట్టణంలోని 16, 19, 20, 21 వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అమలుకావాలన్నా, మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలన్నా మన ఓటు మీదనే ఆధారపడి ఉందన్నారు. మీరు వేసే ఒక్క ఓటు చరిత్రనే మారుస్తుందన్నారు. తప్పటడుగు వేశామో సరిదిద్దుకోవడం కష్టతరంగా మారుతుందన్నారు. ఓటింగ్‌కు మరో వారం రోజుల పాటు సమయం ఉందని ఆలోచించి హరిప్రియ హయాంలో ఎలాంటి అభివృద్ధి జరిగిందని, కాంగ్రెస్ హయాంలో ఎలాంటి అభివృద్ధి జరిగిందనేది గమనించి నిర్ణయం తీసుకోవాలన్నారు. 10 సంవత్సరాలుగా తెలంగాణ రూపురేఖలు మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. నేడు ఎవరో ఇచ్చే డబ్బుమూటలు, ప్రలోభాలకు లొంగిపోతే భవిష్యత్ అంధకారంగా మారుతుందన్నారు. ఇల్లెందు మనుగడ కొనసాగించాలంటే బీఆర్ఎస్‌ను తప్పకుండా గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. హరిప్రియ హయాంలో మున్సిపాలిటీ రాష్ట్ర, జిల్లా వ్యాప్తంగా అవార్డులు తీసుకుందన్నారు. కాంగ్రెస్ మాయమాటలకు మోసపోయే స్థితిలో పట్టణ ప్రజలు లేరన్నారు. కారు గుర్తుపై ఓటు వేసి హరిప్రియకు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రజిత రవి, నాయకులు రాజేశ్, కల్యాణ్, మునాఫ్, రవిశంకర్, కోడి రాజేందర్, గార్ల రమేశ్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**చల్లసముద్రంలో..**

ఇల్లెందు రూరల్, నవంబర్ 22: మండలంలోని చల్లసముద్రంతో పాటు వివిధ పంచాయతీల్లో బుధవారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎంపీటీసీ పూనెం లింగమ్మ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బండారి శ్రీనివాసు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు, అభివృద్ధి, మ్యానిఫెస్టోను వివరిస్తూ కారుగుర్తుపై ఓటు వేసి హరిప్రియను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నరు. కార్యక్రమంలో నాయకులు బండా రి వెంకన్న, బింగి వెంకన్న, పబ్బు శ్రీను, ఆయిల్ నారాయణ, నర్సింహారా వు, వీరభద్రం, ఎల్లయ్యగౌడ్, రాంబాబు, గండు కోటయ్య, కేశాలు, సీత య్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

**టేకులపల్లిలో..**

టేకులపల్లి, నవంబర్ 22: ఇల్లెందు నియోజకవర్గ అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్ గెలుపు కోసం మండలంలోని పలు గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. బుధవారం మండలలోని గంగారం, సంపత్‌నగర్ గ్రామాల్లో బీఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి ఇస్లావత్ బాలునాయక్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి,ప్రతి ఇంటికి చేరిన సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ఓటర్లకు వివరించారు. చంద్రుతండాలో భూక్యా రాజా ఆధ్వర్యంలో చంద్రుతండా, గోప్యితండా, రాజుతండా గ్రామాల్లో హరిప్రియను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు ,ముఖ్య మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.